# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 25 | మంగళవారం, 30 సెప్టెంబర్ 2025 | పేజీలు : 02



WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# కాలిఫోర్నియాలో బతుకమ్మ సంబురం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి ప్రత్యేక ప్రతినిధి :**

బే ఏరియాలోని మిల్పిటాస్ నగరం పూల పరిమళాలతో, బతుకమ్మ పాటల స్వరలహరిలో నిండిపోయింది. ఉమెన్ ఎంపవర్‌మెంట్ అసోసియేషన్ (వేటా) ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ మహోత్సవం సంప్రదాయబద్ధంగా, సాంస్కృతిక రీతిలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. తెలంగాణ జానపద సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ పండుగకు 800 మందికి పైగా పెద్దలు, చిన్నారులు, మహిళలు, కుటుంబ సమేతంగా హాజరై, రంగురంగుల బతుకమ్మలతో ఈ వేడుకను మరింత అందంగా మార్చారు. తెలంగాణ నేల నుండి పూల పండుగగా పేరు పొందిన బతుకమ్మ వేడుకలు విదేశాల్లోనూ అదే ఉత్సాహంతో జరగడం గర్వకారణం. మహిళలు వలయాకారంగా చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, పల్లకిలి పాటలతో హోరెత్తగా, ప్రముఖ నటి ఉదయ భాను , నృత్య నిపుణుడు కొండ్రు హుస్సేన్ , చురుకైన యాంకర్ రచన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారందరి ప్రదర్శనలు ఆహుతుల హృదయాలను మంత్రముగ్ధుల్ని చేశాయి. తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ వేడుకల నిమిత్తం ప్రత్యేకంగా భారత్ నుండి అమెరికా విచ్చేసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ , కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి, సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి సేవలందిస్తున్నారు. అదేవిధంగా వేటా సంస్థ ఫౌండర్ అండ్ అడ్వైజరీ చైర్మన్‌గా సుదీర్ఘకాలంగా మహిళా సాధికారతకు కృషి చేస్తూ, సమాజ సేవలో విశేష పాత్ర పోషిస్తున్నారు. బతుకమ్మ ఉత్సవాల సందర్భంలో ఆమె హాజరు కావడం ప్రవాస తెలంగాణ వాసులకు గర్వకారణంగా నిలిచింది .ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వేటా



కాలిఫోర్నియా సభ్యులైన సుగుణ రెడ్డి, రత్నమాల వంక, హైమారెడ్డి అనుమండ్ల, అనురాధ అలిశెట్టి, జ్యోతి రెడ్డి వీయం, శైలజా రెడ్డి కల్లూరి, సునీత గంప, విశ్వ రెడ్డి వెమిరెడ్డి, పూజా రెడ్డి లక్కడి, అభితేజ కొండా, సేవా సభ్యులు, స్వచ్ఛంద సేవకులను హృదయపూర్వకంగా అభినందించారు. వీరి కృషి వల్లే ఈ వేడుక ఈ స్థాయిలో విజయవంతమైంది. వేటా తాను చేపట్టిన సేవా కార్యక్రమాల ద్వారా కూడా ప్రజల ఆదరణ పొందుతోంది.

## సమాజ సేవలో....!

అంధ బాలుర పాఠశాలకు కంప్యూటర్లు, కోచింగ్ ఇన్స్ట్రక్టర్‌ను అందించడమేగాక, పాఠశాల విద్యార్థులకు బెంచిలు, పుస్తకాలు, ఫ్యాన్లు మొదలైన అవసరమైన సదుపాయాలను అందించింది. వేటా ప్రతి ఏడాది వందలాది పిల్లలకు సహాయాన్ని అందిస్తూ వస్తోంది. ఇది మరింత విస్తరించబోతున్నదని సంస్థ స్పష్టం చేసింది. తెలుగు



సంస్కృతి, సంప్రదాయాలకు విదేశాల్లో గౌరవనీయంగా నిలబడి, సమాజ సేవలోనూ అగ్రగామిగా నిలిచిన వేటా ఈ ఏడాది బతుకమ్మ వేడుకలతో మరోసారి తన ప్రతిభను రుజువు చేసింది.




- తొలిత ఎంపీటీసీ, జడ్పీటీసీ.. ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** ఎట్టకేలకు తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. జడ్పిటిసి, ఎంపిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఎన్నికలకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తొలి, రెండు దశల్లో ఎంపిటిసి, జడ్పిటిసి మిగతా మూడు రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. అనంతరం ఎంపీటీసీ, జడ్పిటిసిలకు అక్టోబర్ 23న తొలి విడత, అక్టోబర్ 27న రెండో విడత ఎన్నికలకు పోలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత మరుసటి రోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపిటిసి, జడ్పిటిసిల కు చేపడుతున్నామని ఆమె తెలిపారు. 31 జిల్లాల్లో 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. 5749 ఎంపీటీసీలు, ప్రతి 565 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని అలాగే 12, 733 పంచాయితీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కమిషనర్ ప్రకటనతో ఎన్నికలకు అమల్లోకి వచ్చింది. అటు పల్లెల్లో ఇక ఎన్నికల వేడి మొదలైంది. లోకల్ బాడీ ఎన్నికలను ప్రధాన పార్టీల అభ్యర్థులు సవాల్గా తీసుకుంటున్నారు. బరిలో ఉండే అభ్యర్థులు గెలుపు బాట పట్టడానికి వ్యూహాలు, ప్రతి వ్యూహాల పనిలో నిమగ్నమయ్యారు.







**దుర్గ మాతకు ఎమ్మెల్యే పూజలు..**

రాయపర్తి మండలంలోని తిరుమలయ్యపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికంగా, భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. - పాలకుర్తి వాణి, రాయపర్తి



## ఆర్టీసీ నూతన ఎండీగా నాగిరెడ్డి

**పాలకుర్తి వాణి, హన్మకొండ :** ఆర్టీసీ నూతన మేనేజింగ్ డైరెక్టర్ గా ఐపీఎస్ అధికారి వై.నాగిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా సేవలందించిన సజ్జనార్ హైదరాబాద్ సీపీగా బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో అగ్నిమాపక శాఖ డీజీగా ఉన్న నాగిరెడ్డిని ఆర్టీసీ ఎండీగా ప్రభుత్వం తాజాగా నియమించింది. దీంతో ఆర్టీసీ ఎండీగా సజ్జనార్ బాధ్యతలు నేడు చివరి రోజు కావటంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ వ్యక్తిలా ప్రయాణించారు.

## కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఎస్సై బదిలీ

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న కె. వంశీ కృష్ణను సంగెం పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా, ఇదే పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎల్.నరేష్‌ను మిల్స్ కాలనీ ఎస్. ఐగా బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.



## సంబురంగా బతుకమ్మ వేడుకలు

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** పాలకుర్తి మండల కేంద్రంలో బతుకమ్మ పండుగను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. సాంప్రదాయ గీతాలు, పూల బతుకమ్మలతో మండల కేంద్రం పండుగ వాతావరణంలో కళకళలాడింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఈ పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో, పూలతో బతుకమ్మలను అలంకరించి, గీతాలు పాడుతూ జరుపుకోవడం సమాజంలో ఐక్యత, స్నేహ భావం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.











## పరశురాముకు అరుదైన గౌరవం

### నిస్వార్థ సేవకు నిజమైన సత్కారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా పాలకుర్తికి చెందిన ఐలయ్య -యాదమ్మ కుమారుడైన గుండె పరశురాం గతంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించినందుకు రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు. నీఫా 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ లో భాగంగా సామాజిక సేవలను గుర్తించి, రక్తదాన శిబిరలు, ప్రకృతి పర్యావరణ రక్షణ. మొక్కలు నాటే కార్యక్రమం, స్వచ్ఛభారత్ జాతీయ ఐక్యత. మతసామరస్యత ప్రభుత్వ ప్రభుత్వేతర సామాజిక చైతన్య కార్యక్రమలు నిర్వహించినందుకు గాను పరశురాములకు వరల్డ్ రికార్డ్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు ను సెంట్రల్ డిప్యూటీ హోమ్ ఎఫైర్స్ మినిస్టర్ బండి సంజయ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కన్నె యాదరాజు, అభినందనలు తెలిపారు.

## జఫర్‌గఢ్ ఎస్సైపై సస్పెన్షన్ వేటు



**పాలకుర్తి వాణి, జఫర్‌గఢ్ :** జనగామ జిల్లా వర్ధన్నపేట ఏసీపీ పరిధిలోని జఫర్గడ్ ఎస్సై రామ్ చరణ్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషన్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. జఫర్గడ్ ఎస్సైగా పనిచేస్తున్న రామ్ చరణ్ ఫిర్యాదారుల నుండి డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పోలీసులు ఉన్నత అధికారులు విచారణ జరిపి సీపీకి నివేదిక అందించారు. సిపీ కి అందిన నివేదిక మేరకు రామ్ చరణ్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మహబూబాద్ జిల్లా పెద్దవంగర ఎస్సైగా పనిచేస్తూన్న సమయంలో ఉప్పరగూడెం గ్రామ సర్పంచ్ భర్తను కొట్టినట్లు ఆరోపణలు రావడంతో గతంలో ఒకసారి సస్పెండ్ కు గురయ్యారు.



## బతుకమ్మ పేర్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి వాణి, పర్వతగిరి :** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు నివాసంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బతుకమ్మ ను పేర్చి ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవం పల్లె ప్రకృతి సాంప్రదాయాలకునిలుటద్దలా తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఊరూ వాడా ఏకమై ఆటా పాటలతో గౌరమ్మ ను కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే సద్దుల బతుకమ్మ పండుగ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలకు, ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341